# TOLET

***Two Bed Room Family Portions***
***(Ground and Second Floor)***
***in Independent House***

*- Area : 1300 sq.ft. each*

*- North facing portion*

*- North and West Roads*

*- Car Parking*

*- Large Hall , Spacious Rooms and Kitchen*

*- Spacious Balconies and open areas*

*- Best Quality Wooden/Electrical/Sanitary and CP fittings/Flooring/Decorative Lighting etc*

*- Spacious Storage Areas*

***READY FOR OCCUPATION***

*Address :*
*Yadlapati's Home ; 1-9-286/2/P*
*Near Ramnagar Gundu*
*Vidyanagar ; Hyderabad - 500 044*

*Contact : 040 - 27071500 :: Mobile : 9948577517*

సంపుటి : 14
సంచిక : 9
డిసెంబరు : 2014

రచన ఇంటింటిపత్రిక

266

పేజీలు : 100
వెల : 30/-

ముఖచిత్రం :: మనవాళ్ళుట్టి వెధవాయిలోయ్! - గిరీశం :: చిత్రకారుడు : బాపు (1963)

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

**సంపాదకీయం..... 5**

## కథ

ఇదీ కారణం
– కోనే నాగ వెంకట ఆంజనేయులు 66

## కారా – 90

వ్యాసమాలిక
పేజీలు : 7 – 35

బాపు ఉత్తర రచన
పేజీలు : 67 – 97

**'కౌముది – రచన'**
**కథల పోటీ – 2015**
పేజీ : 98

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 45

చిలకా ఎగిపో....!
– వసుంధర 52

అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 62

## శీర్షికలు

సాహితీ వైద్యం
– వసుంధర 36

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 61

పజిలింగ్ పజిల్ – 266
నిర్వహణ : 'విరాట్' 64

వచ్చే ప్రత్యేక సంచికలో..........
బాపు ఉత్తర రచన

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**

**చిరునామా**

1-9-286/2/పి : విద్యానగర్

(రాంనగర్ గుండు దగ్గిర)

హైదరాబాద్ -500 044

ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

'బాపు ఉత్తర రచన ప్రత్యేక సంచిక' మీద సర్వేసర్వత్రా మంచి స్పందనలే వచ్చేయి.

ఒకరు మాత్రం సంచిక అందగానే చాలా బాగుందని చెప్పి కూడా, కొద్ది రోజుల క్రితం

10వ పేజీలోని ఉత్తరం ప్రచురించడం ఉచితంగా లేదన్న అభిప్రాయం తెలియజెప్పారు.

నిజానికి ఆ ఉత్తరమే సంచిక మొత్తానికీ తలమానికం అవబోతున్నదన్నది,

అది అందుకున్న వెంటనే మా కేర్పడిన నిశ్చితాభిప్రాయం!

అందులో బాపుగారి పరిణతి ఉన్నతస్థాయిలో ఆవిష్కరింపబడి,

వారి వ్యక్తిత్వాన్ని హిమాలయ శిఖరాగ్రానికి చేర్చింది!

ఆ ఉత్తరం అందుకుని, ప్రచురణకు అందజేసినవారు అసామాన్యులు గదా!

అందులోనూ వారు బాపుగారికి అత్యంత ఆత్మీయులూ, శ్రేయోభిలాషులూనూ!

అలాంటివారు బాపుగారి ఇమేజ్‌కి భంగం వాటిల్లుతుందనే అనుమానం ఈషణ్మాత్రమైనా ఉన్నా

ఆ ఉత్తరాన్ని అసలు బైటికి రానిచ్చేవారు కాదన్నది మా విశ్వాసం!

పైగా ఆ ఉత్తరం బాపుగారి స్వీయ ఆత్మావిష్కరణం!

ఈ శీర్షికకు తామందుకున్న ఉత్తరాలను అందించిన హక్కుదారులందరూ

బాపుగారి శ్రేయోభిలాషులూ, మిత్రులూ, అభిమానులూనూ!

ఒక డాక్టరుగారు తనకు బాపుగారు చాలా ఉత్తరాలే రాశారనీ,

అవన్నీ వారి ఆరోగ్యసంబంధమైనవి కావడంతో వాటిని బహిరంగపరచడం

ఉచితం కాదనుకుంటున్నాననీ చెబుతూ, అలా కాని ఒక ఉత్తరం మాత్రం పంపగలని తెలియజేశారు.

అదీ బాపుగారి అభిమానుల నిబద్ధత!

మా కందిన కొన్ని ఉత్తరాలను ఏనాటికీ బయటపెట్టలేము.

వాటి స్వంతదారులని కూడా అలానే సంయమనం పాటించమని అభ్యర్థించడం జరిగింది కూడానూ!

ఈ శీర్షిక ప్రధానోద్దేశం బాపుగారి మహోన్నత వ్యక్తిత్వాన్ని

వారి మాటల్లోనే ఆవిష్కరించడం మాత్రమేనన్నది మా వినమ్ర నివేదన!

**266**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలువు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**266 (డిసెంబరు, 2014) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

**ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...**

– సంపాదకుడు

# కాళీపట్నం..... నవతీతరణం

## కారా మాష్టారి 90వ పుట్టిన రోజు వేడుకలు

ఆదివారం 9-11-2014 విశాఖపట్నం



డా. జి. రఘురామారావు
కార్యదర్శి
09989022314

ఆచార్య క. వ. న. శర్మ
అధ్యక్షులు
09448113195

ఒక మనిషి 90 ఏళ్లు జీవించడం అబ్బురమేమీ కాదు.
అర్థవంతంగా, ఆదర్శప్రాయంగా జీవించడం మాత్రం అబ్బురమే!
వివిన మూర్తి తన వ్యాసంలో అన్నట్లు మాస్టారి జీవితంలోని అన్ని కోణాలనూ
ఆవిష్కరించే ప్రయత్నం 'కారా-90 అభినందన ప్రత్యేక సంచిక'లో
జరిగిందా అన్నది ఎవరికి వారు తేల్చుకోవాల్సిన విషయమే!
మచ్చుకి కొన్ని వ్యాసాలను ముందు పేజీల్లో ఇస్తున్నాము.
మా కందిన మాస్టారి ఫొటోల క్వాలిటీ సంతృప్తికరంగా లేనందున
ప్రచురింపలేకపోతున్నందుకు విచారిస్తున్నాము.
సెయింట్ ఆంథోనీ స్కూలు శిష్యగణంతోనూ, సన్మానం
ఫొటోలను మాత్రం 2, 99 పేజీలలో ప్రచురించడం జరిగింది.
మాస్టారికి 'రచన' శుభాభినందనలు!

# నాన్న - జ్ఞాపకాలు - జ్ఞానం

పండగలకు ఇంటి దగ్గర లేకుండా
రచయితల మీటింగులకు వెళ్లే నాన్న మీద
చిన్నప్పుడు వచ్చిన కోపం జ్ఞాపకం ఉంది

విదేశాలకు వెళ్లకుండా అడ్డుకుని
సామాజిక రుణం గూర్చి లెక్చర్ ఇచ్చిన నాన్నకి
సంపాదించటం రాదు - సంపాదించనీయరు అని
యవ్వనంలో వచ్చిన కోపం జ్ఞాపకం ఉంది

రోజుకు పన్నెండు గంటలకు పైగా
పుస్తకాలు చదువుతూ... కిళ్లీలమీద కిళ్లీలు తినే
నాన్న ఆరోగ్యం గురించి అమ్మ పడే ఆరాటం, కోపం జ్ఞాపకం ఉంది

డబ్బై మూడేళ్ల వయసులో కథానిలయం మొదలుపెట్టి
మండే ఎండల్లో సైతం రాష్ట్రమంతా తిరిగి
పుస్తకాలు మోసుకొచ్చిన నాన్న ముఖం జ్ఞాపకం ఉంది

చెట్టంత చిన్నకొడుకు పోయినప్పుడు
కంటతడిపెట్టిన నాన్న
రావిశాస్త్రిగారు పోయినపుడు ఏకధాటిగా ఏడ్వటం జ్ఞాపకం ఉంది

అర్థాంతరంగా ముగ్గురు కొడుకులూ
అరవై ఏళ్లు సహచర్యం చేసిన భార్యా చనిపోయినా
తట్టుకొనే మనస్థైర్యం పుస్తకపఠనం ఇస్తుందని
నాన్న చూపిన బాట జ్ఞాపకం ఉంది
కానీ -
మహానుభావులకు లక్ష్యమే ప్రధానమని,
తపస్సంటే ముక్కు మూసుకుని జపం చేయటం కాదని
లక్ష్యం కోసం నిరంతర సాధన అనీ
దానివలన సమాజానికి ఎనలేని మేలు జరుగుతుందన్న జ్ఞానం
ఇప్పుడు -
నాకు, నా భార్యకు, నా పిల్లలకు ఉంది.

కె. వి. ఎస్. ప్రసాద్ (కథానిలయం ట్రస్టీ)

కథా నిలయం

# ఆవు మీద వ్యాసం

**1979** మార్చి ఒకటవ తేదీన ఉద్యోగరీత్యా విశాఖ పట్టణంలో అడుగు పెట్టేను.

పరిచయస్థులెవరూ లేనందున సాయంత్రాలు కాలక్షేపానికి జగదాంబ సెంటర్ బస్టాండు రైలింగ్ మీద కూచుని, 35వ ఏట, సిగరెట్లు తాగడం మొదలెట్టేను – ఒంటరితనం నుంచి తప్పించుకోడానికి.

ఆ అలవాటు ఈనాటికీ నిరాఘాటంగా కొనసాగుతోంది.

'దీనికి కారణం వివినమూర్తే' అంటుంటాను ఎప్పుడూ, సరదాగా.

అలా అనడానికో పిట్టకథ ఉంది.

ఏప్రిల్ నెలలో ఓ రోజు, ఢిల్లీలో ఉండే, నాకు బాబాయి అయిన వై. హెచ్.రావుగారు తన కుమారుడు భాస్కర్ ఆఫీస్‌లో పనిచేస్తున్నాడని చెప్పి, 'ఈయనా కవే నీలాగా' అంటూ వివినమూర్తిని పరిచయం చేశేరు.

ఆ సంఘటన కారణంగా మొదట కారా మాస్టారితో తొలి పరిచయం. ఆ తర్వాత అక్కడి మిగతా సాహితీవేత్తలతో సహవాసం నా జీవన గమనాన్ని మార్చివేసింది. అదే వివినమూర్తి ఓ నెల ముందుగానే పరిచయం అయి ఉంటే ఆ పరిచయాల మత్తులో ఓలలాడుతూ అసలు సిగరెట్లు తాగడానికి ఆస్కారమే ఉండేది కాదు మరి!

ఇదంతా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే ఆనాటి మాస్టారి ప్రియశిష్యులలో వారి మానసపుత్రుడిగా రూపాంతరం చెందిన వివినమూర్తి ద్వారానే మాస్టారితో సహ అనేకానేకమంది సాహితీవేత్తలతో ఏర్పడిన పరిచయాలు, సహవాసం కారణంగానే నేనీనాడు 'రచన' శాయిగా మారడం జరిగింది.

అప్పటిదాకా, ప్రచురణ అవుతున్నాయనే జోష్ మీద, తోచిన విషయాల మీద ఎడాపెడా కథలు రాసేస్తూ, అవీ ఇవీ అనకుండా అన్ని పత్రికలూ–పుస్తకాలూ చదివేస్తూ, నచ్చిన కథలను సేకరించి దాచిపెట్టుకుంటూ వస్తున్నవాడికి ఎలాంటివి చదవాలి, ఎలాంటివి రాయాలి అన్నదానిమీద కొంత అవగాహన ఏర్పడుతూ వచ్చింది. అయినా చిన్నతనంలో పఠనాసక్తిని పెంపొందించిన సాహిత్యాన్ని చిన్నచూపు చూడకూడదన్నది ఇప్పటికీ సడలని విశ్వాసం. అది కొందరు ఒప్పుకోకపోవచ్చు. కానీ నిజం నిజమే గదా!

ఆ రోజుల్లోనే జగదాంబ సెంటర్ బస్టాండు రైలింగ్ మీద కూచుని అక్కడ తోపుడు బళ్ల మీద తినుబండారాలను అమ్ముకునేవారిని పరిశీలించడం జరిగింది, చాలా సాయంత్రాలు.

దాని ఫలితంగానే 'సొతంత్రం చిగురేసింది' అనే మా కథ పురుడు పోసుకుంది. 'వై. రాంబాబు & శాయి' పేరిట ప్రచురింపబడిన కొన్ని మంచి కథల్లో ఇది ముఖ్యమైనది. 'ఇలాంటి కథ ఫలానా భావజాల మున్న రచయితే రాయాలి – మీరు కాదు' అన్న విమర్శ వచ్చింది కూడా! అది వేరే సంగతి!

అప్పుడెప్పుడో పంతులుగారు ఏదేని విషయం మీద వ్యాసం వ్రాయమంటే ఓ కుర్రాడు రెండో వాక్యంలోనే ఆవుని ప్రవేశపెట్టి మిగతా వ్యాసమంతా దాని మీదే వ్రాసేవాడన్న చాటుకథ మనందరకూ తెలి సిందే!

ఆ కుర్రాడిలాగే 1991(దీపావళి)లో 'రచన' ప్రారంభించిన తర్వాత నేను ఎప్పుడెవరితో ఏ ప్రస్తావన వచ్చినా వెంటనే 'రచన'కి సంబంధించిన విశేషాలే ఊకదంపుడుగా మాట్లాడేవాడిని. అలా మాట్లాడడం ఎదుటి వారిని ఎంతగా ఇబ్బంది పెడుతూ ఉండి ఉంటుందో అన్న జ్ఞానం చాలా చాలా ఏళ్లకిగానీ కలిగింది కాదు.


నా ఆ ఊకదంపుడు 'ఆవు' కథలకి తరచుగా బలైపోతూ ఉండే వారిలో మాస్టారిది ప్రథమ స్థానం.

నాకు ఆ విషయం ఆకళింపు అయ్యేదే కాదు.

నా గోల నాదే!

అయినా మాస్టారు భరించేవారు.

సహించేవారు. ఊరడించేవారు. వెన్ను తట్టేవారు.



అది ఆయన సంస్కా రం, గొప్ప మనసు.

ఆ ఓరిమి, సహనం ఆయనకే చెల్లింది.

ఫిబ్రవరి 22, 1997న 'కథానిలయం' ప్రారంభించబడింది.

చాలామంది మాస్టారి మీద గౌరవాభిమానాలతో తలో చేయీ వేసి అది ఈనాడు ఈ రూపానికి రావడానికి తోడ్పడ్డారు.

దానికి మాస్టారు ఆ వయసులో కూడా ఎంతగా ఎలా ప్రాకులాడారో మనందరికీ తెలిసిందే! అందరిలా నేనూనూ!

అయితే మరో చిన్న ఉడుత సాయం కూడానూ...

మాస్టారు కథానిలయానికి బాపుగారి చేత ఏదైనా బొమ్మ వేయించ దానికి ప్రయత్నించమన్నప్పుడు, "నే అడగడమేంటి మాస్టారూ ... మీరంటే బాపుగారికి ఎంతో గౌరవం గదా... మీరే ఉత్తరం రాయండి... పని జరిగిపోతుంది" అన్నాను.

ఆ తర్వాత ఓ రోజు బాపుగారి ఫోను – "కాళీపట్నం రామారావు గారు కథానిలయానికి లోగో వేయమని అడిగారు. మొదట్లో రచనకు వేసిన కన్ను కాన్సెప్ట్ బావుంటుందనిపిస్తోంది. మీకేం అభ్యంతరం లేదు కదా?" అనడిగేరు.

"అదేంటి సార్... నన్నడుగుతారు... మీరెలాగూ రచనకు మరో లోగో వేసిచ్చేరుగదా... దాన్లో కనుగుడ్డుకి బదులు సూర్యుడిని – కథాన్వేషణ – వేస్తే బాగుంటుందేమో చూడండి" అని చనువుగా బాపుగారికి ఓ ఉచిత సలహా కూడా ఇవ్వడం జరిగింది.

అప్పట్నించీ మాస్టారు తిరగని ఊరు లేదు...

కలవని మనిషి లేదు...

ఎక్కడి కెళ్లినా, ఏం మాట్లాడినా 'కథానిలయం' ప్రస్తావన తేకుండా ఉండలేకపోయేవారు. తెచ్చి పుస్తకాల కోసం జోలె పట్టేవారు.

అలాంటి అకుంఠిత, అవిరళ కృషికి ఫలితమే ఈనాడు మన ముందున్న నేటి 'కథానిలయం'.

ఐదారేళ్ల క్రితం అనుకుంటాను...

ఓసారి మిత్రుడు చంద్రతో కూచున్నప్పుడు మాస్టారు అన్న మాటలు :

*"శాయిగారు ఎప్పుడూ 'రచన' గురించే ఎందుకు మాట్లాడుతూండే వారో నాకు ఇప్పుడు తెలిసింది"*

✪

*తా.క. : మాస్టారి నూటొక్కో జన్మదినోత్సవంనాడు సాష్టాంగ ప్రణామం చేయాలన్నది నా అభిలాష!*


'రచన' శాయి

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

శ్రీధర్

రేఖాచిత్రం



## ఆ కొన్ని క్షణాలే...

కదిలిపోయే క్షణాలన్నీ
కాలవాహినిలో లీనమౌతాయి,
నీ చెలిమిలో గడిచిన కాలం మాత్రం
వీడని నీడలా నన్నంటి ఉంటుంది,
వెనుతిరిగిన నాకు దరహాసాలనందిస్తుంది!
వేసారిన మనసుకి వసంతం చూపిస్తుంది!!

*(మే 1985)*

## S. Lakshminarayana    బాపు :: స్కూల్ ఫైనల్

1986లో మద్రాసు అమెరికన్ సెంటర్ ద్వారా ఒక సమాచారం వచ్చింది.

వుత్సాహవంతులైన చిత్రకారులు దరఖాస్తు చేరుకోవాలన్నారు.

అర్హులైన వారిని ఆరు వారాల పాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రభుత్వ లాంఛనాలతో పర్యటింపచేస్తారట. అక్కడి ప్రసిద్ధ మ్యూజియమ్‌లను, ఆర్ట్ గ్యాలరీలను, విశ్వవిద్యాలయాలను అధికారికంగా చూపుతారట.


అప్పుడు నా మిత్రుడు శ్రీ మాగంటి కోటేశ్వరరావు (మేమిద్దరం ఆంధ్రజ్యోతిలో కలసి పనిచేశాం) బాపు పేరును ప్రతిపాదిస్తూ కావల్సిన డాక్యుమెంట్లు అడిగారు. వాటిలో ఎస్.ఎస్.ఎల్.సి. రిజిష్టర్ కూడా ఉంది.

బాపుకి ఏవేవో చెప్పి అసలు సంగతి చెప్పకుండా రిజిష్టర్ కాపీ తీసుకున్నాను. అమెరికన్ సెంటర్‌కి అన్నీ పంపాను. అంతా అనుకూలంగానే వుంది గాని బాపు వయసు పరిమితి దాటింది. పైవాళ్లు 'సారీ' అనేశారు. బాపుగారికి యీ సంగతులేవీ తెలియవు. ఈ నకలు మాత్రం మిగిలింది.

బాపుకి యిలాంటివి ఏవైనా ముందుగా చెబితే, "నేను Born Looser, అదేం జరగదు" అనేవారు నవ్వుతూ.

"విమానంలో వెళ్తుంటే నాకు కంట్లో నలుసు పడింది. So lucky I am" అనీ అంటుండేవారు.

– శ్రీరమణ



## Synopsis of Sriramarajyam :: Script - Storyboard

This is a unique book ever written in the history of Indian Motion Picture Production by a Director and a Writer together about the conception, home work involved and finally shaping it into an artistic real image movie.

The story is that of Uttara Rama Charitra or popularly known as the story of Kusha and Lava the sons of Lord Srirama and Sita.

The first part of the book deals with the script deftly handled and penned by Late Sri Mullapudi Venkata Ramana with reverence to the great Epic Ramayana. The nuances of script writing for mythological movies can be understood by the readers progressively and the story comes into their grasp. The script narrates the story of Kusha and Lava in print but one can visualize it on the mental frame.

Further to make a movie it is quite essential to prepare a comprehensive story board and this book gives an overall perspective how exactly the Director has to proceed forward. A good number of sketches drawn for the Storyboard as visualized by the Director are included, aptly supported by the Writer's dialogues or suggestions.

It is equally important that the sets and graphics were conceived in the proper perspective befitting the period movies and a lot of art work goes in. Many important sketches are included from which the sets were constructed and the make believe magnificent period buildings are presented, on art paper, in color.

Due to certain compulsions like time and financial restrictions, actors' responses many a times spontaneous alterations will be made in the process of movie making. But this book gives an unabridged versions of the original script, songs and sequences as well as scenic visuals envisaged by Writer and the Director.

This artful book can be treated as a self-instructional referral handbook for young aspirants who want to build their careers in meaningful movie making.

Bapu

(Bapu)
Author and Copyright Holder

'కౌముది' (www.koumudi.net) వెబ్ మాసపత్రిక

మరియు

'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఇంటింటి పత్రిక

# కథల పోటీ - 2015

***బహుమతులు: పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500 /-***

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000 /-***

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2015 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతికి ఎంపిక కాని కథలలో కొన్నింటిని సాధారణ ప్రచురణకు తీసుకోవడం జరుగుతుంది.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలోను, రచన మాసపత్రికలోను ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 5, 2015 ఫలితాల ప్రకటన: మే 1, 2015**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:** **రచన మాసపత్రిక**
**1-9-286/2/P విద్యానగర్ , హైదరాబాదు 500 044**

లేదా

**KOUMUDI, 4251 Escudo Ct, DUBLIN, CA-94568,USA**
**Email: editor@koumudi.net**

సూచన: ఇ -మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020


100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : DEC. 2014 : RNI NO. APTEL/2001/4453 : Postal Regn. No. H/SE-745/2012-2014
DATE OF PUBLICATION : 27-11-2014 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month

1966-67లో ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురింపబడిన

# బాపు కార్టూన్లు

# గిరీశం ది గ్రేట్

పుస్తకరూపంలో డిసెంబరు 15 విడుదల!



కాహిని బుక్స్

1/4 డెమి సైజు
పేజీలు : 100
వెల : రు. 200/-